దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శనివారం। 6 । జూన్। 2026

శ్రీ చైతన్య కోహెడ క్యాంపస్‌లో విద్యార్థి మృతి ఘటనపై విచారణ జరపాలి

తెలంగాణ రక్షణ సేన నాయకులు పోగుల సుతేష్ డిమాండ్

తొలిసమయం, వరంగల్:

హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కోహెడ క్యాంపస్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్న హుజురాబాద్‌కు చెందిన దేవేందర్ రెడ్డి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన నాయకులు పోగుల సుతేష్ అన్నారు. నిన్న రాత్రి విద్యార్థి మృతి చెందగా, అతన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం ఉందని, అయితే ఇప్పటి వరకు కూడా కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని చూపించకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఇదే శ్రీ చైతన్య క్యాంపస్‌లో పూజా రెడ్డి అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో విద్యార్థి మృతి చెందడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ, కార్పొరేట్ కళాశాలల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పోగుల సుతేష్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

కార్మికులకు కనీస వేతనాల పెంపు బూటకం: ఎం.డి. యూసుఫ్

తొలి సమయం, వనపర్తి; జూన్, 05:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపు కార్మికుల జీవన స్థితిగతులకు అనుగుణంగా లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన మండలి సభ్యుడు ఎం.డి. యూసుఫ్ విమర్శించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన జిల్లా స్థాయి సెమినార్‌లో ఆయన మాట్లాడారు.కనీస వేతన మండలి సిఫార్సులను పక్కనబెట్టి ప్రభుత్వం జీవో నెం.6ను జారీ చేసిందని, దానిని సవరించి కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగేళ్లుగా వేతనాలు పెంచలేదని, పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషంట్ కేర్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా చేయాలని, లేకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.సెమినార్‌లో ఏఐటీయూసీ, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

14న రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు

తొలి సమయం, ఇల్లందు;జూన్, 05:

ఇల్లందు, జూన్ 5: వెంకట్ డాన్స్ అకాడమీ (), యూత్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు బాల, సాయి జ్ఞాపకార్థం జూన్ 14న ఇల్లందులో తెలంగాణఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఖమ్మంలోని మంత్రి కార్యాలయంలో పోటీల బ్రోచర్‌ను తుంబూరు దయాకర్ రెడ్డి ఆవిష్కరించారు. యువతలోని కళా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు.జూన్ 14న ఉదయం 9 గంటల నుంచి ఇల్లందు క్లబ్‌లో జరిగే ఈ పోటీల్లో వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్, సోలో, డ్యూయెట్ విభాగాలతో పాటు జూనియర్, సీనియర్ కేటగిరీలు ఉంటాయి. పాల్గొనే ప్రతి ఒక్కరికీ షీల్డ్, సర్టిఫికెట్ అందజేయడంతో పాటు విజేతలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కళాకారులు, డ్యాన్సర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనినిర్వాహకులు కోరారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

తొలి సమయం, పాల్వంచ, జూన్ 05 :

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ ఎస్‌జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో కొత్తగూడెం సెంట్రల్ పార్క్‌లో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పార్క్‌లో పచ్చదనాన్ని పరిరక్షించేందుకు మొక్కను నాటారు. పార్క్‌లో ఉన్న ప్లాస్టిక్‌ను గోనె సంచుల ద్వారా సేకరించి డస్ట్‌బిన్‌లో వేశారు. ప్లాస్టిక్ మహమ్మారిని దూరం పెడదాం, పచ్చని ప్రకృతిని కాపాడుకుందాం అనే ప్లాస్టిక్ ప్రతిజ్ఞను పార్క్‌లో ఉన్న వాకర్లతో చేయించారు. ప్లాస్టిక్ వద్దు, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్‌కు పూర్తిగా నో చెబుదాం. మొక్కలు నాటుదాం, మన పరిసరాలను పచ్చదనంతో నింపుదాం. ప్రకృతిని రక్షిద్దాం, భూమిని కాలుష్య రహితంగా మార్చడానికి మన వంతు కృషి చేద్దాం అని సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి చారి, జిల్లా ట్రెజరర్ దాసరి సమ్మయ్య, సాంస్కృతిక విభాగ జిల్లా నాయకులు శనగ రామచందర్ రావు, వాకర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయి

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

తొలి సమయం కొత్తగూడెం జూన్ 5

శుక్రవారం గంగారం మండలం మర్రిగూడెం రైతు వేదికలో ప్రజా దర్బార్ కార్యక్రమం,మహాదేవునిగూడెం ఆశ్రమం ప్రాథమిక పాఠశాలలో ఆవరణంలో గిరిజన కార్పొరేషన్,డిఆర్డిఓ, జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు లడ్డు తయారీ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్, లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు, రాష్ట్రవ్యాప్తంగా మన జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఏజెన్సీ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా పేద అర్హులైన ప్రతి ఒక్కరికి దరఖాస్తు చేసుకున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ అతి ప్రాముఖ్యంగా ఈ ప్రజా దర్బారును భావించి బాధ్యత అయితంగా దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు, గతవారం నిర్వహించిన ప్రజాదర్బారులో వచ్చిన దరఖాస్తులలో అధిక శాతం పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అంతర్గత రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై అధికంగా వచ్చాయని అందులోని 300 దరఖాస్తులు రాగా 119 దరఖాస్తుల ద్వారా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధారుల ఎంపిక చేసి పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశ పెట్టి కార్యక్రమాలు నిర్వచించడం జరుగుతుందని, అందులో భాగంగా ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రం ద్వారా ఉపాధి అవకాశాలు పొందడం కోసం, ప్రైవేటు భాగస్వామ్యంతో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇప్ప పూల ద్వారా అనేక ఆరోగ్య సూత్రాలు, రక్తహీనత, తదితర లాభాలు జరుగుతాయని, విప్పపువ్వు నూనె, పౌడర్, తదితర వస్తువులను తయారు చేయు విధానం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు, స్వయం సహాయక బృందాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందని, ఇప్పటికే సుమారు 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని అట్టి వడ్డీ పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు, ఇప్పపువ్వు ద్వారా ఇప్పటికే అదిలాబాద్ జిల్లాకు చెందిన బాగు భాయ్, హైదరాబాదులో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ఇప్ప పువ్వు లడ్డులను అమ్మకాలను కొనసాగించి లాభాలు గడిస్తుందని అన్నారు అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో ఆర్థికంగా ఇబ్బందులకు గురి అయిన స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి నిర్మించడం, ప్రైవేటు సంస్థ ద్వారా లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, గ్రామాలలో అంతర్గత అభివృద్ధి, సి సిరోడ్లు, పొలాలకు వెళ్లే మార్గంలో మట్టిది రహదారులు, ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్ లు, చెరువుల అభివృద్ధి వివో బిల్డింగ్ల నిర్మాణం, కరెంటు లైన్లో నిర్మాణం, చేపట్టడం జరుగుతుందని తెలిపారు, అడవి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఈ రోజు కావడం అందరూ బాధ్యత అధికంగా అడవులను సంరక్షించాలని, ఎట్టి పరిస్థితులలో చెట్లు కొట్టరాదని, మొక్కలు నాటాలని సూచించారు, అడవికి ఇబ్బందులు కలగకుండా రహదారులు నిర్మించాలని, అందుకు ఫారెస్ట్ అధికారులు సహకరించాలని తెలిపారు, ప్రజలు భవిత, వాత్సల్య, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆరోగ్య సమస్యలకు ఎల్ఓసిలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించే పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా బలంగా ఉండాలని సూచించారు, అర్హులైన వారందరికీ పెన్షన్లను మంజూరు చేయడం కోసం సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా దర్బారు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే సంబంధిత శాఖలకు సిఫారసు చేసి, అర్హులైన వారికి పథకాలను మంజూరు చేయడం జరుగుతుందని, గత ప్రజా దర్బారులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించామని రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందించడం జరిగిందన్నారు,ఈరోజు ప్రజాదర్బారులో (372) దరఖాస్తులు వచ్చాయి..అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు పంపిణీ చేసి, మండలంలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పులుసం ఉదయశ్రీ, కృషిక లకు సన్మానించారు,ఈ సమావేశంలో డీఎఫ్ఓ విశాల్ బత్తుల, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణి,రెవెన్యూ డివిజనల్ అధికారిని క్రిష్ణవేణి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్, అన్ని విభాగాల జిల్లా అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు గడ్డ సాక్షిగా రేవంత్ పచ్చి అబద్దాలు : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

తొలి సమయం, వనపర్తి జూన్ 05

రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టు లపై ఎలాంటి అవగాహన లేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు గడ్డ సాక్షిగా పచ్చి అబద్దాలు మాట్లాడు తున్నారని మాజీ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి మాట్లాడుతూ ఒక టీఎంసీకి 15 వేల ఎకరాల పంట సాగు అని కేంద్ర జలసంఘం సమావేశాల్లో చెప్పడం వల్ల పరువు పోవడమే కాకుండా, టీఎంసీకి 15 వేల ఎకరాలు లెక్కగట్టి కేటాయిస్తే తెలంగాణ శాశ్వతంగా నీటి హక్కులు కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాల లెక్కలు నమ్ము కుంటే రాష్ట్ర రైతాంగం డ్రిప్పు లు, స్ప్రింక్లర్ల మీదనే ఆధారపడాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘటన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకా నికి రూ.35,200 కోట్ల పనులు చేసింది నిజం కాదా ? ఈ ఎత్తిపోతలకు వ్యతిరే కంగా వందల కేసులు వేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ? అంటు ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కాల్వల టెండర్లు రద్దు చేయడం వల్ల ఇప్పుడు రూ.4 వేల కోట్ల భారం పెరిగిందని ఆయన విమర్శించారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేసింది మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ మంత్రి గుర్తు చేశారు. ఎత్తిపోతల పథకాల్లో మొదట చేయాల్సింది పంపులు, లిఫ్ట

పనులేనని వెల్లడించారు. 2006లో కాంగ్రెస్ పదిలేసిన కేఎల్ఐ ఎత్తిపోతల పనులను 2016 లో బీఆర్ఎస్ పూర్తి చేసిందని ఆయన వివరించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోసం 27,100 ఎకరాల భూసేకరణకు గాను 26,800 ఎకరాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే సేకరించారని ఆయన తెలిపారు. భూసేకరణలో మిగిలింది 300 ఎకరాలు కాగా భూసేకరణ అసలే చేయలేదని ఆరోపించడం సిగ్గుచేటని మాజీ మంత్రి అన్నారు.అబద్ధానికి అంగీ, లాగు వేస్తే పాలమూరు బిడ్డను అని చెప్పుకునే ముఖ్యమంత్రి 30 నెలల్లో ఏ ప్రాజెక్టులు పూర్తి చేశారని, తాము ఏ ప్రాజెక్టు లను అడ్డుకున్నామని నిలదీశారు. అబద్ధానికి అంగీ, లాగు వేస్తే అది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలో రెండు రోజుల పర్యటన జరిపి అబద్దాలు వల్లించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లోనే ఇదే స్క్రిప్టు చదివితే ప్రజలకు కొంచెం భారమైనా తగ్గేదని మాజీ మంత్రి అన్నారు.

ఉచిత ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

తొలి సమయం, వనపర్తి జూన్ 05

పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో భుజాలాక భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థంగా భుజాలా సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ని శుక్రవారం సాయంత్రం మాజీ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 140 మందికి పైగా ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన సేవా కార్యక్రమాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వనం రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, వెంకటేష్, వడ్డె రమేష్, మధు, గోవిందు, సాయినాథ్, గుమ్మడం గ్రామ సర్పంచ్ నగేష్ బాపు రెడ్డి, చెన్నయ్య, మహమ్మద్ నసీరుద్దీన్, ఆంజనేయులు, బాలస్వామి, నరసింహ, పురుషోత్తం, ఈశ్వర్, వేణు, నాగరాజు, మదిలేటి, కురుమూర్తి, లక్ష్మణ్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాల పెంపు బూటకం

తొలి సమయం, వనపర్తి జూన్ 05

కనీస వేతన మండలి సిఫార్సులు బుట్టదాఖలు.జీవో నెంబర్ 6 సవరించి కనీస వేతనం 26 వేలకు పెంచాలి. ఎం.డి.యూసుఫ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన మండలి సభ్యులు. ప్రభుత్వాల నూతన ఆర్థిక విధానాలు కార్మికుల సంక్షేమానికి గొడ్డలి పెట్టు. ఆసుపత్రి కార్మికులకు జీతాలు పెంచకపోతే సమ్మె తప్పదు.ఎం నరసింహ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన కార్మికుల కనీస వేతనాల పెంపు బూటకం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన బోర్డు సభ్యులు యం.డి.యూసుఫ్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుత కానీస వేతనాలు–కార్మికుల జీవన స్థితిగతులు అనే అంశంపై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి.యూసుఫ్ మాట్లాడుతూ:–తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డులో సుదీర్ఘకాలం కార్మికుల సంక్షేమం దృష్ట అనేక అంశాలను అధ్యయనం చేసి బోర్డు సభ్యులు అందరూ ఏకగ్రీవంగా కనీస వేతనం కిందిస్థాయి కార్మికులకు 20,250 నుండి 3 కేటగిరీలుగా 28 వేల వరకు పెంచాలని స్పష్టంగా నివేదిక సిఫార్సులు అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా తాజాగా ప్రభుత్వం కనీస వేతనాలను పెంచిందని అయితే పెంచిన కనీస వేతనాలు కార్మికుల జీవన ఆరోగ్య ఆర్థిక భద్రతకు ఎలాంటి భద్రత కల్పించే విధంగా లేదని మండిపడ్డారు. తెలంగాణ కవినిస వేతన పోటు చేసిన సిఫారసులను పరిగణలోకి తీసుకోకుండా ఆశాస్త్రీయంగా వేతనాల పెంపు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బుట్ట దాఖలు చేసిన సిఫారసులను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతన తాజా జీవో 6 ను సవరించి కార్మికులకు 26వేల వేతనం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ:–కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు కార్మికుల సంక్షేమానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నాయని ధ్వజమెత్తారు. ఆసుపత్రి పారిశుద్ధ సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి టెండర్ గైడ్లైన్స్ ప్రకారం పెరగాల్సిన వేతనాలు నాలుగేళ్లు గడుస్తున్న ఒక్కో పైసా కూడా పెంచకపోవడం బాధాకరమని అన్నారు. రోగుల మలమూత్రాలు ఎత్తిపోసి వెలకట్టలేని సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులందని ప్రభుత్వం వేషరతుగా పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనం 26వేలకు పెంచాలని లేకపోతే సమ్మె తప్పదని హెచ్చరిం చారు. విపనగండ్ల ఆసుపత్రి పడకల సామర్థ్యం తగ్గింపు సరికాదని ఆరోపించారు. కార్మికులు హక్కుల సాధన ఐక్య పోరాటలతో సాధ్యమని వేతనాల పెంపుకై క్షేత్రస్థాయి నుండి మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా నేత జి.రమేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు శ్రీనివాస్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేవీసీ నేత భరత్, వనపర్తి బ్రాంచ్ అధ్యక్షులు గంధం శీను, సీనియర్ నాయకులు నరసింహ, లింగం శెట్టి,నాయకులు నరేందర్, కుమార్, రాజేష్,కృష్ణ, జలాల్,ఖదీర్,మోహన్, వెంకటేష్ భీమయ్య, బాలరాజ్, కళావతి,లక్ష్మి, పార్వతమ్మ,పెంటమ్మ, భాగ్యమ్మ, సంతోషమ్మ, భాగ్య, మన్నెమ్మ, చెన్నమ్మ, లక్ష్మి, భూదేవి, పార్వతమ్మ, చెన్నమ్మ,వరలక్ష్మి, లింగమ్మ,రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎంపికైన సుందర్ రెడ్డిని అభినందించిన కొత్వాల

తొలిసమయం, పాల్వంచ, జూన్ 05 :

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా కార్యకర్తలను సమీకరించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల కాంగ్రెస్ కు నూతనంగా అధ్యక్షునిగా ఎంపికైన గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డిని కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నూతన అధ్యక్షులు పాల్వంచ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండలంలోని 36 పంచాయతీల్లో పర్యటించి, పార్టీ సర్పంచులతో, నాయకులతో, కార్యకర్తలతో సమన్వయంతో పని చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.